www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం జిల్లా అనుబంధం

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

Volume : 13 | Issue : 325 | Rangareddy | Editor : Yela Purushothom | 12,Thursday,February,2026 | Pages : 4+ | Price : 3/-

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పుర ఎన్నికలు

- సమస్యాత్మక బూతులను పరిశీలించిన ఎస్పీ
- కౌంటింగ్ పూర్తి అయ్యేవరకు ఎన్నికల కోడ్ ఉంటుంది
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 నగర నిజం:జిల్లాలో జరుగుతున్న మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా వికారాబాద్ పట్టణంలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలైన కొత్తగాడి మరియు అల్లంపల్లి ప్రాంతాల్లోని పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాటు మరియు పోలీస్ బందోబస్తును ఎస్పీ సమీక్షించారు.ఓటింగ్ ప్రశాంతంగా పూర్తి అయ్యేవరకు అప్రమత్తం గా ఉండాలని,సంబంధిత పోలీస్ అధికారులకు సూచనలు జారీ చేశారు. జిల్లాలో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ఎన్నికల కోడ్ ఉంటుంది అని, కావున ప్రతి ఒక్కరు ఎంసీసీ నిబంధనలు పాటించాలని ఎస్పీ ఇట్టి సందర్భంగా తెలియజేయడం జరిగింది.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం
## - రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్-

- మొయినాబాద్ లో పర్యటించి పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కాంగ్రెస్ నేత నరేందర్




రాజేంద్రనగర్, ఫిబ్రవరి 11(నగరనిజం ప్రతినిధి):తెలంగాణ వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జయభేరి మోగించడం ఖాయమని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ విశ్వాసం ప్రకటించారు. ప్రజా పాలనతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్న నరేందర్..... పంచాయతీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లోసైతం ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ అధిష్టానం ఏర్పాటుచేసిన మీడియా కోఆర్డినేషన్ కమిటీలో నరేందర్ సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా లోని మొయినాబాద్ లో పర్యటించిన జెల్లపల్లి నరేందర్.... మొయినాబాద్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కంజర్ల భాస్కర్ తో కలిసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాష్ట్ర కాంగ్రెస్ నేత, మీడియా కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు నరేందర్.... మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాన్ని ఏ పార్టీ అడ్డుకోలేదని జోస్యం చెప్పారు. రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం గడిచిన రెండేళ్లుగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతోందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం పాలనతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, ఇందుకు ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలే ఒక చక్కని నిదర్శనం అని నరేందర్ అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్,బీజేపీ పార్టీలకు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని జెల్లపల్లి నరేందర్ జోస్యం చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## కీసర బ్రహ్మోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు



నగర నిజం న్యూస్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, జవహర్ నగర్, తేదీ: 11 ఫిబ్రవరి 2026మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని కీసరగుట్టలో శ్రీరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మల్కాజ్గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వాన్ సూచించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించేందుకు బుధవారం కీసర డిప్యూటీ కమిషనర్ ఎన్ వసంతతో కలిసి కీసరగుట్టను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి సౌకర్యవంతంగా ఉండేలా క్యూలైన్లను పెంచాలని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ బస్సులు పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.భద్రత పరంగా ఎలాంటి లోపాలు లేకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించాలని, అత్యవసర చికిత్స కోసం అవసరమైన సిబ్బంది, మందులు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఎండాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశించారు.దైవదర్శనానికి వచ్చే వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక వాహన సదుపాయం కల్పించాలని, జాతరలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. పూజ సామాగ్రి, ఆహార పదార్థాలు సహా అన్ని వస్తువుల ధరలు భక్తులకు అందుబాటులో ఉండేలా చూసి, అధిక ధరలకు విక్రయించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.జాతర రోజుల్లో ఆలయ పరిసరాల్లో అగ్నిమాపక సిబ్బంది, ఫైర్ ఇంజన్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి లక్ష్మణ్, డిఈలు మాధవాచారి, సంతోష్, అనిల్, అఖిల్, ఏఎంసీ గంగన్న, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా నిలిచిన మత్స్యకారులు

- కేంద్ర బడ్జెట్ మత్యకారులను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం
- సమ్మెకు మద్దతుగా కరపత్రం విడుదల



నాగర్ కర్నూల్ జిల్లా ఫిబ్రవరి 11 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం అద్వర్యం లో పెబ్బేటి శంకర్ జిల్లా కన్వీనర్ పిలుపు మేరకు సమ్మెకు మద్దతుగా కరపత్రం విడుదల చేశారు.ఈ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని విద్యుత్ సంస్కరణ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ ఐ సిలో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం, సహకార రంగాన్ని నిర్వీర్యంచేసి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని, దేశవ్యాప్తంగా కార్మిక ప్రజారైతు వ్యవసాయ కూలీ మత్స్యకార వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, రైతు, ప్రజా సంఘాల పిలుపులో భాగంగా 2026 ఫిబ్రవరి 12న జరిగే అఖిల భారత సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున మత్స్యకారులు, మత్స్య కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ పిలుపునిస్తుందని అన్నారు. బుధవారం పెద్దకొత్తపల్లి మండలంలో టి ఎం కె ఎం కె ఎస్ జిల్లా కన్వీనర్ పెబ్బేటి శంకర్ అద్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. అయిన ఈ సందర్భంగా పెబ్బేటి శంకర్ మాట్లాడుతూ.... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని తద్వారా దేశంలో పెట్టుబడుదారులు పారిశ్రామికవేత్తలు దేశీయ, విదేశీ కార్పొరేట్లు తమ దోపిడీ ఎదేచ్ఛగా చేసుకునే విధంగా వేల కోట్లు లాభాలు పోగేసుకోవడానికి మార్గం సుగమం చేస్తుంది. 40కోట్ల మంది సంఘటిత అసంఘటిత కార్మికులు వారి కుటుంబాలు చితికిపోయేలా గత 79 సంవత్సరాలుగా కార్మికులు, శ్రామికులు పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను తెచ్చిందని పైగా లేబర్ కోడ్ వల్ల అసంఘటిత రంగ కార్మికులకు అనేక ప్రయోజనాలు లభిస్తాయని బిజెపి కేంద్ర ప్రభుత్వం అబద్దపు ప్రచారం చేస్తుంది. లేబర్ కోట్లతో కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు సంఘటితమయ్యే హక్కు నిరసనలు సమ్మెలు చేసే హక్కులపై ఉక్కుపాదం మోపారు, ఉద్యోగ భద్రత పట్ల యాజమాన్యాలకున్న అన్ని బాధ్యతలను తొలగించారు. కాంట్రాక్టు కార్మికులను నియమించుకోవడానికి ఈ లేబర్ కోడ్ వల్ల అవకాశం తొలగించడంతో మేడే పోరాటం స్ఫూర్తితో సాధించుకున్న ఎనిమిది గంటల పని దినానికి బదులుగా 12 గంటల కార్మికులతో శ్రమదోపిడీ చేస్తూ ఈ లేబర్ కోడ్ లతో ప్రసూతి ప్రయోజనాలను మింగేస్తాయి పెట్టుబడుదారులు కార్పొరేట్ యజమానులు కార్మికుల శ్రమను దేశ ప్రజల సంపదను ఎదేచ్ఛగా దోచుకునేందుకు శ్రామికులను బానిసత్వంలోకి నెట్టేందుకు ఈ లేబర్ కోడ్ దోహదం చేస్తాయి. భారతదేశంలో మత్స్యవృత్తి జీవనాధారంగా సుమారు 6 కోట్ల మంది మత్స్యకారులు, మత్స్య కార్మికులు ఉపాధి పొందుతున్నారు. మత్స్య సంపద (చేపలు, రొయ్యలు ఉత్పత్తులు) ఎగుమతుల ద్వారా దేశానికి ప్రతిఏటా వేలకోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యం ఆదాయంగా వస్తుంది మరియు కోట్లాది ప్రజలకు పౌష్టికాహారమైన ఆహారాన్ని అందిస్తుంది.8వేల కిలోమీటర్ల సముద్ర తీరం గంగా, యమునా, గోదావరి, కృష్ణ, పెన్నా వందలాది నదులు, ఉపనదులు వేలాది రిజర్వాయర్లు లక్షల్లో చెరువులు కుంటల ఆధారంగా మత్స్య వృత్తిలో మైదాన ప్రాంతం మత్స్యకారులు సముద్ర తీరప్రాంత మత్స్యకారులు చేపల మార్కెట్లలో హోల్ సేల్ రిటైల్ చేపల వ్యాపారం చేసేవాళ్లు ఎగుమతులు దిగుమతులు డ్రెస్సింగ్ మరియు ప్రాసెసింగ్ చేసే మత్స్యకారులు మరియు ఇతర బోట్ల తయారీ, వలల తయారీ, ఐస్ ప్యాకింగ్ వంటి అనుబంధ వృత్తులపై ఆధారపడి కోట్లాదిమంది మత్స్యకారులు ఉపాధి పొందుతున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేదు. ఎలాంటి ప్రణాళిక లేకపోవడం వల్ల వృత్తినే నమ్ముకున్న కోట్లాదిమంది మత్స్యకారులు వృత్తి చేస్తూ ఆర్థిక అభివృద్ధి లేక పేదరికంలో అనేక ఇబ్బందులు పడుతూ బతుకులు గడుపుతున్నారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం మత్స్య పరిశ్రమ అభివృద్ధి 6 కోట్ల మంది మత్స్యకారుల సంక్షేమానికి 2026-27 సంవత్సరంలోబడ్జెట్ లో కేవలం 8500 కోట్లు మాత్రమే నిధులు కేటాయించడం చాలా బాధాకరం. మత్స్య వృత్తి ప్రాణాంతకమైన వృత్తి, దినదినం ప్రాణగండంతో ప్రతిరోజు ఏదో ప్రాంతంలో పదుల సంఖ్యలో వృత్తిలో మత్స్యకారులు మరణిస్తున్నారు. సరైన జీవిత భద్రత లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇన్సూరెన్స్ ఎక్స్‌గ్రేషియా అమలులో రాష్ట్రాల మధ్య వ్యత్యాసాలు ఉన్నాయి. మత్స్య సొసైటీలకు రుణాలు సంక్షేమ పథకాలు అమలు చేసే ఎన్ సిడిసి నాబార్డ్ ఎన్ఎఫ్ డిబి సంస్థలు ఎలాంటి రుణాలు ఇవ్వడం లేదు. మత్స్యకారులకు ప్రత్యేకంగా ఉండే కేంద్ర ప్రభుత్వ గృహనిర్మాణ పథకాన్ని బిజెపి అధికారంలోకి వచ్చాక ఎత్తివేయడం జరిగిందన్నారు. జలవనరులను రిజర్వాయర్లను మత్స్యకారుల నుండి దూరం చేసి పెద్ద పెద్ద సంస్థలకు కార్పొరేట్లకు అప్పగించే కుట్రలు చేస్తున్నారు. తద్వారా కోట్లాది మంది మత్స్యకారులను గంగమ్మకు చేపల వేటకు దూరం చేసి మత్స్యకారుల పొట్టలు కొట్టే చర్యలను ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మికులు రైతులు ప్రజా సంఘాలతో ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున మత్స్యకారులు భాగస్వామ్యం కావాలని పిలుపునిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పెబ్బేటి శంకర్ గువ్వలి పెద్ద లక్ష్మయ్య గువ్వలి రాముడు పుట్ట రమేష్ పెబ్బేటి స్వామి చెంది వెంకటేష్ నరసింహా చిన్న లక్ష్మయ్య శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వైశ్యరాజు జ్యూయలర్స్
## నూతన షోరూమ్ ప్రారంభం




హైదరాబాద్, ఫిబ్రవరి 11(నగర నిజం) సోమాజిగూడ మెయిన్ రోడ్డులో వైశ్యరాజు జ్యూయలర్స్ వారి నూతన షోరూమ్‌ను "సినీతార కాజల్ ఆగర్వాల్" చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించబడగా, నగరంలోని ప్రముఖులు, ఆభరణ ప్రియులు భారీగా హాజరయ్యారు. ప్రారంభ వేడుకలో తొలి కొనుగోలును గౌరవనీయులు జామి భోజరాజు నిర్వహించారు. ఈ సందర్భంగా వైశ్యరాజు జ్యూయలర్స్ మేనేజింగ్ డైరెక్టర్ వైశ్యరాజు భద్రగిరి రాజు మాట్లాడుతూ, "మా ప్రయాణం ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో ప్రారంభమై, నేడు 16వ బ్రాంచ్‌గా హైదరాబాద్ సోమాజిగూడలో ప్రారంభమవడం చాలా ఆనందంగా ఉంది. వినూత్నమైన డిజైనర్ కలెక్షన్లతో వినియోగదారుల విశ్వాసాన్ని మరింత పెంపొందించడానికి కృషి చేస్తాము" అని తెలిపారు. ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్లుగా అన్ని రకాల 22 క్యారెట్ బంగారు ఆభరణాలపై ఫ్లాట్ 6% తగ్గింపు అందిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే వివిఎస్ క్లారిటీ, ఈ ఎఫ్ కలర్, ఐజిఐ సర్టిఫైడ్ డైమండ్ ఆభరణాలు రూ. 49,500/- నుండి ప్రారంభమవుతున్నాయని చెప్పారు. సాధారణ వెండి వస్తువులపై మజూరీ చార్జీలు లేవని, జీఎస్టీని కూడా సంస్థే భరిస్తుందని పేర్కొన్నారు. అదనంగా కేజీ వెండి వస్తువుల కొనుగోలుపై కేజీకి రూ. 15,000/- వరకు తగ్గింపు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక ఆఫర్లు పరిమిత కాలం మాత్రమే అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ షోరూమ్‌ను సందర్శించి ప్రత్యేకమైన డిజైనర్ కలెక్షన్లను వీక్షించి, ఈ ప్రారంభోత్సవ ఆఫర్లను వినియోగించుకోవాలని సంస్థ ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో వైశ్యరాజు జ్యూయలర్స్ చైర్మన్ వైశ్యరాజు ఫల్గుణరాజు, డైరెక్టర్లు వైశ్యరాజు నరేష్, వైశ్యరాజు కిరణ్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని మున్సిపాలిటీల్లో పోలింగ్ శాతం పరిశీలించిన ఆదర్శ్ రెడ్డి

● బీఆర్ఎస్ విజయం ఖాయం అని ధీమా



నగర నిజం ఫిబ్రవరి 11 సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఆదర్శ్ రెడ్డి గురువారం నియోజకవర్గ పరిధిలోని అన్ని మున్సిపాలిటీల్లో విస్తృతంగా పర్యటించి పోలింగ్ శాతంపై వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాజీ ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.పర్యటన సందర్భంగా ప్రజల నుంచి వస్తున్న స్పందనను పరిశీలిస్తే పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు భారీ ఆధిక్యత స్పష్టంగా కనిపిస్తోందని ఆదర్శ్ రెడ్డి తెలిపారు. అన్ని ప్రాంతాల్లో పార్టీ అభ్యర్థులకు ప్రజలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని, ముఖ్యంగా యువత, మహిళలు, కార్మిక వర్గం బీఆర్ఎస్ వైపే బలంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.పటాన్‌చెరు నియోజకవర్గంలోని అన్ని మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం ఖాయమని, ప్రజలు ఇప్పటికే తమ నిర్ణయాన్ని వెల్లడించారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ ముగిసే వరకు పార్టీ శ్రేణులు అప్రమత్తంగా పనిచేసి, ప్రతి ఓటర్‌ను పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చేలా సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా పార్టీ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు ఆదర్శ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రతి మున్సిపాలిటీలో బాధ్యతలు నిర్వహించిన ఇన్‌చార్జీలను అభినందిస్తూ, వారి సమన్వయంతోనే పార్టీ ప్రచారం, పోలింగ్ ప్రక్రియ విజయవంతంగా కొనసాగుతోందని ప్రశంసించారు.

# వనపర్తి జిల్లాలోని 5 మున్సిపల్ కు ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్

● జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి







ద వనపర్తి జిల్లా: నగర నిజం ఫిబ్రవరి 11 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) వనపర్తి జిల్లా 5 మునిసిపల్ ఎన్నికలు నేపథ్యంలో బుధవారం నాడు పోలింగ్ సందర్భంగా పకడ్బందీ పోలీసు బందోబస్తు నడుమ పోలైన ఓట్లను స్ట్రాంగ్ రూములకు తరలిస్తున్న అధికారులు వనపర్తి జిల్లాలోని వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత 5 మున్సిపాలిటీలకు బుధవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత 5 మున్సిపాలిటీల్లో మొత్తం కలిపి 88,738 ఓట్లు పోల్ కాగా, 75.56% వోటింగ్ పర్సంటేజీ నమోదయిందని కలెక్టర్ తెలిపారు. కాగా, మున్సిపాలిటీ వారీగా చూసుకుంటే వనపర్తిలో 45,904 ఓట్లు పోల్ కాగా 71.51%, కొత్తకోటలో 14,319, ఓట్లు పోల్ కాగా 78.71% పెబ్బేరు లో 11,912 ఓట్లు పోల్ కాగా 83.11%, ఆత్మకూరు లో 8958 ఓట్లు పోల్ కాగా 7736% , అమరచింత 7645 ఓట్లు పోల్ కాగా 83.58% నమోదైనట్లు తెలిపారు.బుధవారం నాడు ఉదయం 7 గంటల నుండి ప్రారంభమయి సాయంత్రం 5.00 గంట వరకు జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ తీరును కలెక్టరేట్లోని సమావేశం మందిరం నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, సాధారణ ఎన్నికల పరిశీలకులు లక్ష్మి బాయి, వ్యయ పరిశీలకులు శ్రీనివాస్ తో కలిసి పర్యవేక్షించారు.అంతకుముందు కలెక్టర్ పోలింగ్ ప్రారంభమైన వెంటనే వనపర్తి మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డు మర్రికుంట పరిధిలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రానికి చేరుకొని వరుసలో నిలబడి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా, కలెక్టర్ వనపర్తి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన 23, 15 వ వార్డు, హరిజనవాడ జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన 19, 21వ వార్డు లోని పోలింగ్ కేంద్రాలని సందర్శించి సరళిని పరిశీలించారు. మర్రికుంట మోడల్ పోలింగ్ కేంద్రం వద్ద మీడియాతో మాట్లాడిన కలెక్టర్ ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని తెలియజేశారు. పోలింగ్ నేపథ్యంలో పోలీస్ శాఖ ద్వారా కట్టుదిట్టమైన శాంతిభద్రతలు అమలు చేసినట్టు తెలిపారు. పోలైన ఓట్లను పకడ్బందీ పోలీసు బందోబస్తు నడుమ స్ట్రాంగ్ రూములకు తరలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# 450ఓట్ల మెజారిటీతో రాము నాయక్ గెలుస్తున్నారు

● బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుట్రలు, కుతంత్రాలు చేసినా

● మా విజయాన్ని ఆపలేరు..





నగర నిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 11::వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ 13వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాము నాయక్ బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించనున్నట్లు కాంగ్రెస్ నాయకులు హరిహర గౌడ్ పేర్కొన్నారు.13వ తేదీన ఓట్ల లెక్కింపు రోజు 450ఓట్ల మెజారిటీతో రాము నాయక్ గెలుపొందుతారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 13వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి రాము నాయక్ మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుట్రలు, కుతంత్రాలు చేసినా మా విజయాన్ని ఆపలేరని అన్నారు. భారీ మెజారిటీ తో గెలవనున్నట్లు.. అంతేగాకుండా ఎమ్మెల్యే సహకారాలతో ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతామన్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా పదమూడవ వార్డ్ ప్రజలకు, ప్రతీ ఒక్కరికీ కాంగ్రెస్ నాయకులు ధన్యవాదములు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో 13వ వార్డ్ కి చెందిన కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఐదేళ్ల సేవా ప్రస్థానానికి కళ్లెం నవజీవన్ రెడ్డికి కమలానగర్ వాసుల ఘన సత్కారం



ఎల్బీనగర్, ఫిబ్రవరి 11 (నగర నిజం) హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్ కాలనీ ప్రజలు, కార్పొరేటర్‌గా ఐదు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న కళ్లెం నవజీవన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కాలనీ అభివృద్ధిలో విశేష కృషి చేసినందుకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు.గత ఐదు సంవత్సరాలలో కమలానగర్ కాలనీ అభివృద్ధి దిశగా పెద్ద ఎత్తున మార్పులు చోటుచేసుకున్నాయని స్థానికులు పేర్కొన్నారు. సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ, వీధి లైట్లు, పారిశుధ్య పనులు మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో కాలనీ రూపురేఖలు మారిపోయాయని తెలిపారు. కాలనీ అభివృద్ధి కోసం రూ.2 కోట్లకు పైగా నిధులు వినియోగించి ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించారని కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు.“మా కాలనీని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు నవజీవన్ రెడ్డి గారే” అని కాలనీ పెద్దలు, మహిళలు, యువత ప్రశంసించారు.ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు చూపుతున్న ఆదరణ, నమ్మకమే తనకు మరింత సేవ చేయాలనే ఉత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు. కమలానగర్‌ను ఆదర్శ కాలనిగా తీర్చిదిద్దేందుకు భవిష్యత్తులో కూడా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతానని హామీ ఇచ్చారు. ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు జక్కిడి రాజ్ కిరణ్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు టీవీ రావు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సుబ్బా రావు, భరత్ సింగ్, వెంకటేశ్వర్లు, రామారావు, దివాకర్ లింగం, పుష్పాంజలి, మదన్ రెడ్డి, సంగ్రామ్, కిషన్ రావు, వెంకటేష్ గౌడ్, మల్లేశ్వరరావు, జగదీశ్వర్ తదితరులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పుర ఎన్నికలు

## పోలింగ్ కేంద్రాలలో బందోబస్తు పోలింగ్ సరళిని పరిశీలించిన

## జిల్లా ఎస్పీ:సునిత రెడ్డి, ఐపీఎస్.





వనపర్తి జిల్లా: నగర నిజం ఫిబ్రవరి 11 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు )వనపర్తి జిల్లా పరిధిలో బుధవారం నాడు జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ముందుగా వనపర్తి మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ భద్రత పై తెలుసుకోవడం జరిగింది మరియు అనంతరం ఆత్మకూర్, అమరచింత, మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సరళి, పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్త్ ఏర్పాట్లను మరియు కౌంటింగ్ సెంటర్ల భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్ పరిశీలించారు. ఆత్మకూరు, అమరచింత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను స్వయంగా పరిశీలించి పోలింగ్ సరళి, పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించి

ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణం మున్సిపల్ ఎన్నికలు కొనసాగేలా చూడాలని తెలిపారు..పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఓటు వేయడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, క్యూ లైన్ లో ఉండేలా చూడాలని ఆయన తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు పోలీస్ విభాగం హై అలర్ట్‌లో కొనసాగాలని, శాంతి--భద్రతలను కాపాడడంలో ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతగా ఉండాలని తెలిపారు. ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీలలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని చివరి సమయంలో అత్యంత అప్రమత్తంగా ఉండి కట్టుదితమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరగాలనే ఉద్దేశంతో కౌంటింగ్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సమగ్రంగా పరిశీలించారు. సీసీటీవీ పర్యవేక్షణ, ప్రవేశ నియంత్రణ, సిబ్బంది విధులపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.పోలింగ్ కౌంటింగ్ సమయంలో ప్రజలు పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిసిఆర్బి డిఎస్పి, బాలాజీ, ఆత్మకూరు సీఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, సిసిఎస్ సీఐ, అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఆత్మకూరు ఎస్సై, జయన్న, అమరచింత ఎస్సై, స్వాతి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



నగరనిజం



# బ్రహ్మోత్సవాలకు “ శ్రీ శివగంగ దేవాలయం” ముస్తాబు



మహేశ్వరం,ఫిబ్రవరి 11, (నగరనిజం ప్రతినిధి వత్తుల భాస్కర్) :మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ శివగంగ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు దేవాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. శివభక్తులతో కిటకిటలాడేలా ఆలయ ప్రాంగణాన్ని పూల అలంకరణలు, విద్యుత్ దీపాల కాంతులతో ప్రత్యేకంగా సర్వసిద్ధం చేస్తున్నారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకాలు, లింగార్చనలు, మహా నైవేద్యాలు నిర్వహించనున్నారు. మహాశివరాత్రి రోజున రాత్రంతా జాగరణ, భజనలు, శివ నామస్మరణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరగనున్నాయి.ఈ వేడుకలకు పరిసర ప్రాంతాలతో పాటు దూర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఆలయ కమిటీ ఏర్పాట్లను వేగవంతం చేసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుధ్యం, భద్రత చర్యలు తీసుకుంటున్నారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అధిక సంఖ్యలో భక్తులు హాజరైన సరే విజయవంతం చేసేలా ఏర్పాట్లు భారిగ చేశారు.

## భక్తులకు ఇబ్బందు ల్లేకుండా బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు




శ్రీ శివగంగ రాజరాజేశ్వర స్వామి దేవాలయ కమిటీ “చైర్మన్ అల్లే కుమార్”

మహాశివరాత్రి సందర్భంగా శ్రీ శివగంగ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు సంబంధించి భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాము. భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు ఏర్పాట్లు జరుగుతున్నాయి. భక్తుల రాకపోకలకు ఆటంకం లేకుండా క్యూలైన్లు, దర్శన ఏర్పాట్లు చేస్తున్నాము అలాగే రద్దీని దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛంద సేవకులను నియమించి, భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాము.పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని,నిరంతరం శుభ్రత చర్యలు చేపడుతాము.భక్తులు ఆలయ నియమాలను పాటిస్తూ శాంతియుతంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి.

# పిల్లల్ని గాయపరుస్తూ భయపెడుతూ

## అటవీశాఖ అధికారులు స్పందించి కొండెంగను తరలించాలి





మహేశ్వరం,ఫిబ్రవరి 11 (నగరనిజం ప్రతినిధి వత్తుల భాస్కర్) :పసి పిల్లల్ని గాయపరుస్తూ భయపెడుతూ భయాందోళనకు గురిచేస్తుంది ఓ కొండెంగా, వివరాల్లోకి వెళితే కందుకూరు మండలం పులిమామిడి గ్రామంలో గత కొన్ని నెలలుగా గ్రామంలో కొండగ తిరుగుతూ మనుషుల నెత్తి పైన ఎక్కుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది మధ్యాహ్న సమయంలో ఇండ్ల దగ్గర తల్లిదండ్రులు లేకపోవడంతో పసిపిల్లలు ఆడుకుంటున్న సమయంలో హఠాత్తుగా వస్తున్న కొండెంగ పసిపిల్లలు తీవ్ర భయాందోళనకు లోనై ఆసుపత్రుల పాలవుతున్నారు. గత కొన్నాళ్లుగా ఎవరిని ఏమని కొండంగా కొన్ని రోజులుగా పిల్లలను గీరిపేడుతు కరుస్తూ భయభ్రాంతులకు గురిచేస్తుంది అటవీశాఖ అధికారులకు సమాచారం అందించిన ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులతో పాటు అటవి శాఖ అధికారులు స్పందించి గ్రామంలో తిరుగుతున్న కొండెంగాను తరలించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా ముగిసిన ది గాడియం 6వ ఎడిషన్ తెలంగాణ స్టేట్ ఓపెన్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ -2026



హైదరాబాద్/నగర నిజం : ది గాడియం 6వ ఎడిషన్ తెలంగాణ స్టేట్ ఓపెన్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ -2026 మంగళవారంతో ముగిసింది. 7వ తేదీ నుండి10వ తేదీ వరకు జరిగిన ఈ టోర్నీలో మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడెమీ క్రీడాకారిణులు నర్రా హర్షిణి, శాన్వి చెలూరి జంట అండర్ 11 గర్ల్స్ డబుల్స్ విభాగంలో అద్భుతమైన ఆటతో రజత పతకం గెలుచుకున్నారు. క్వార్టర్ ఫైనల్స్ లో గోపిచంద్ అకాడమీ క్రీడాకారిణులు హన్విత, స్పృహ కేల్కర్ జోడి మీద 15/04 ,15/02 స్కోర్ తో సెమి ఫైనల్ మ్యాచ్ లో నైట్ ట్రైన్ అకాడెమీ క్రీడాకారిణులు నిత్య పుల్లగుర, భవ్య జోడి మీద 15/07 ,15/04 స్కోర్ తో గెలిచి ఫైనల్స్ కి చేరుకున్నారు. ఫైనల్స్ లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణులు అధ్యా రెడ్డి, షీనా శ్రీ జోడి మీద చివరి వరకు పోరాడి 21/19 ,15/13 స్కోర్ తో టౌర్నమెంట్ రన్నర్స్ గా నిలిచారు. 37 నిమిషాల పాటు నువ్వా నేనా అని సాగిన మ్యాచ్ లో చివరకు మ్యాచ్ పాయింట్ జోడి సిల్వర్ మెడల్ తో సరిపెట్టుకున్నారు. టైటిల్ ఫేవరేట్స్ గా టోర్నమెంట్ లో అడుగు పెట్టిన మ్యాచ్ పాయింట్ జోడి నర్రా హర్షిణి, శాన్వి చెలూరి అద్భుతమైన ఆటతో అలరించారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ ప్లేయర్, ఇండియా టాప్ సీడ్ ప్లేయర్ సాత్విక్ రెడ్డి సర్టిఫికెట్స్, ట్రోఫీ, క్యాష్ అవార్డు ప్రధానం చేశారు. దాదాపు 800 మంది క్రీడాకారులు ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మ్యాచ్ పాయింట్ ఫౌండర్, చైర్మన్ వేణు ముప్పాల మాట్లాడుతూ తమ అకాడెమీ కోచింగ్ సిబ్బంది ఎంతో క్రమశిక్షణతో శిక్షణ అందించారని రానున్న రోజుల్లో మ్యాచ్ పాయింట్ నుండి మరింత మంది క్రీడాకారులు సత్తా చాటడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నర్రా హర్షిణి, శాన్వి చెలూరి లను అభినందించారు.

